నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12

**కామారెడ్డి దశ మార్చేందుకు** సీఎం కేసీఆరే స్వయంగా వస్తుండు. ఎన్నికల్లో కడుపు నిండా ఆశీర్వదించండి. అఖండ మెజార్టీని కట్టబెట్టండి. కామారెడ్డిని అభివృద్ధి చేసే జిమ్మేదార్ నాది అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న తరుణంలో ప్రచార బాధ్యతలు పర్యవేక్షిస్తున్న కేటీఆర్.. మంగళవారం పాత మాచారెడ్డి, పాత కామారెడ్డి మండలాల్లో పర్యటించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సర్వరోగ నివారిణి జిందాతిలిస్మాత్ అన్నట్లు కేసీఆర్ వచ్చినంక అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గోదావరి నీళ్లు తెచ్చి రైతుల పాదాలు కడుగుతామని ప్రకటించారు. కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ గురించి రైతులు ఆందోళన చెందవద్దని, దాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. 30 రోజులు కష్టపడండి. గ్రామాల్లో, వాడల్లో చర్చ పెట్టండి. కేసీఆర్ రాకతోని నియోజకవర్గం ఎట్ల అభివృద్ధి చెందుతదో వివరించండని సూచించారు. ఉద్యమ సత్తా చూపించాలని, ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 9న కేసీఆర్ కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో ప్రజలంతా హాజరై దీవించాలని కోరారు.

– నిజామాబాద్, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ ప్రతినిధి) / కామారెడ్డి, మాచారెడ్డి

-మధ్య పేజీల్లో..



# కామారెడ్డి అభివృద్ధికి నాది జిమ్మేదార్

- కేసీఆర్ వచ్చాక కామారెడ్డి దశ తిరుగుతుంది
- ఉద్యమ సత్తా చూపాలె.. ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావాలె
- కేసీఆర్ వస్తుండనే షబ్బీర్ పారిపోతుండు
- కొడంగల్‌లో గెలవని రేవంత్ ఇక్కడ గెలుస్తడా..?
- సలాకలు, సిమెంట్ ఇచ్చేటోళ్లను నమ్మొద్దు
- కామారెడ్డి, మాచారెడ్డి సభల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని క్షమించేది లేదన్న కేటీఆర్

ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హామీ





**ఇదే మా ఆహ్వానం** ఈ నెల 3న ఆర్మూర్‌లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆహ్వానించారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు అందించారు.

# వేల్పూర్‌కు జనం వెల్లువెత్తాలి

- లక్షలాదిగా తరలిరావాలి: మంత్రి వేముల పిలుపు
- రేపు వేల్పూర్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- ఏర్పాట్లు పరిశీలించిన ప్రశాంత్‌రెడ్డి



**వేల్పూర్** ఎక్స్ రోడ్‌లో రేపు నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు వెల్లువలా తరలిరావాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్పైసెస్ పార్కు ఆవరణలో నిర్వహించనున్న సభా ఏర్పాట్లను మంత్రి వేముల మంగళవారం పరిశీలించారు. సీఎం కేసీఆర్, తనను మనస్ఫూర్తిగా ఆశీర్వదించేందుకు స్వచ్ఛందంగా రావాలని కోరారు. అధికారం, పదవుల కోసం ఎంతకైనా తెగించిన కాంగ్రెస్ పార్టీకి పొరపాటున అవకాశమిస్తే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని హెచ్చరించారు.

– వేల్పూర్, అక్టోబర్ 31

వివరాలు IV లో



వేల్పూర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

# బూత్ కార్యకర్తలదే కీలక పాత్ర

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల
- నగరంలో ముమ్మరంగా ప్రచారం
- గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో భారీగా చేరికలు



నగరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

-లోపలి పేజీల్లో..